క్లుప్తంగా

సబ్‌కలెక్టర్ కార్యాలయంలో ప్రతి సోమవారం ప్రజావాణి



మాట్లాడుతున్న సబ్ కలెక్టర్

మిర్యాలగూడ అర్బన్ : మిర్యాలగూడ సబ్ డివిజన్ స్థాయిలో ప్రతి సోమవారం ప్రజావాణిని నిర్వహించనున్నట్లు సబ్ కలెక్టర్ నారాయణఅమిత్ తెలిపారు. శుక్రవారం ఆయన విలేకరులతో మాట్లాడారు. డివిజన్‌లోని వివిధ మారుమూల గ్రామాల్లోని ప్రజలు తమ సమస్యలు పరిష్కరించాలని కోరుతూ నల్లగొండ జిల్లా కలెక్టరేట్‌కు వెళ్లడం ఆర్థిక భారంతో పాటు సమయం కూడా వృథా అవుతుందని ప్రజల సౌకర్యం కోసం డివిజన్ సమస్యలు సబ్ కలెక్టరేట్‌లో పరిష్కరించేందుకు అన్నిశాఖల అధికారులు ప్రజావాణిలో హాజరై చర్యలు తీసుకోవాలని కోరుతామని తెలిపారు. ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని, ప్రతి సోమవారం ప్రజావాణి కార్యక్రమం నిర్వహించేందుకు అన్ని ఏర్పాటు పూర్తి చేశామని తెలిపారు. ఆయన వెంట తహసీల్దార్ ఎస్.హరిబాబు ఉన్నారు.

దరఖాస్తు చేసుకోవాలి

డిండి : మండల కేంద్రంలోని ఆదర్శ పాఠశాలలో గెస్ట్ ఫ్యాకల్టీ పోస్టులకు ఆసక్తి ఉన్న వారు దరఖాస్తు చేసుకోవాలని ప్రిన్సిపాల్ నారాయణరెడ్డి శుక్రవారం ఒక ప్రకటనలో కోరారు. ఈ సందర్భంగా పీజీటీ తెలుగు, పీజీటీ ఇంగ్లీష్, పీటీజీ మ్యాథ్స్ 02, పీజీటీ ఎకనామిక్స్, పీజీటీ కామర్స్, టీజీటీ ఇంగ్లీష్ సబ్జెక్ట్‌లలో ఖాళీ ఉన్నాయని తెలిపారు. ఈనెల 21వ తేదీ నుంచి 23 వరకు స్థానిక ఆదర్శ పాఠశాలలో దరఖాస్తుల స్వీకరించనున్నట్లు తెలిపారు. మరిన్ని వివరాలకు 9490596989 ఫోన్ నంబర్‌ను సంప్రదించాలన్నారు.

డిండికి అంబులెన్స్ కేటాయించడం హర్షణీయం

డిండి : మండలానికి 108 అంబులెన్స్ కేటాయించడం హర్షణీయమని బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు దొంతినేని వెంకటేశ్వరరావు, మండలాధ్యక్షుడు నల్లవెల్లి రాజేష్‌రెడ్డి శుక్రవారం ఒక ప్రకటనలో హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా పదేళ్ల నుంచి మండలానికి అంబులెన్స్ సౌకర్యం లేకపోవడంతో అత్యవసర సమయంలో మండల ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారన్నారు. డిండికి 108 అంబులెన్స మంజూరు చేయించిన దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలూనాయక్‌కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. నూతనంగా కేటాయించిన అంబులెన్స్‌ను త్వరలోనే స్థానిక పీహెచ్‌సీలో ఎమ్మెల్యే ప్రారంభించనున్నట్లు తెలిపారు.

లారీ అసోసియేషన్ నూతన కమిటీ ఎన్నిక

చింతపల్లి : మండల కేంద్రంలోని లారీ అసోసియేషన్ నూతన కమిటీని శుక్రవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా కొప్పుల యాదయ్యగౌడ్, ఉపాధ్యక్షుడిగా అనంతుల కాటమయ్య, ప్రధాన కార్యదర్శిగా ఎండీ ఆదిల్, కోశాధికారి ఎండీగౌడ్, కార్యదర్శిగా పగడాల సైదులు, కమిటీ సభ్యులుగా ఆదిమల్ల రమేష్ కూడాల వెంకటయ్య, ఎండీ ఇబ్రహీం, నూనె అశోక్ లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అనంతరం మినీ ట్రాన్స్‌పోర్టు డీసీఎం అసోసియేషన్ ఏర్పాటు చేశారు. అధ్యక్షుడిగా గజ్జ శీను, ఉపాధ్యక్షుడిగా ఎండీ చాంద్ పాషా, ప్రధాన కార్యదర్శిగా గోవిందు పరమేశ్, కార్యదర్శిగా జాహెద్, ముంత నిరంజన్ జగదీశ్ యాదవ్ ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో వెంకటయ్య, షాబుద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

జనాభా దామాషా ప్రకారం రిజర్వేషన్లు ప్రకటించాలి

దేవరకొండ : బీసీ కుల గణన చేపట్టి జనాభా దామాషా ప్రకారం 42శాతం రిజర్వేషన్లు కల్పించాలని బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదిర్శ చింతపల్లి శ్రీనివాస్‌గౌడ్ డిమాండ్ చేశారు. శుక్రవారం బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఆర్డీఓ కార్యాలయం వరకు ర్యాలీ నిర్వహించి ఆర్డీఓ కార్యాలయంలో వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీసీ కులాల గణన చేపట్టిన తర్వాతే ప్రభుత్వం స్థానిక సంస్థల ఎన్నికలు జరుపాలని కోరారు. ఈ కార్యక్రమంలో చొల్లేటి భాస్కరాచారి, ఏకుల రాజారావు, అంకం చంద్రమౌళి, లలిత, బ్రహ్మచారి, శ్రీనివాసులు, వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.

అక్రమ డిప్యూటేషన్లు రద్దు చేయాలని వినతి



ఎంఈఓకు వినతిపత్రం అందజేస్తున్న టీఎస్‌యూటీఎఫ్ నాయకులు

పెద్దఅడిశర్లపల్లి : మండలంలోని కోనమేకలవారి గూడెం ప్రాథమిక పాఠశాలలో పనిచేస్తున్న ఉపాధ్యాయురాలు చైతన్య అక్రమ డిప్యూటేషన్‌తో పర్వతగిరి ప్రాథమిక పాఠశాలకు వెళ్లారని వెంటనే ఆ డిప్యూటేషన్ రద్దు చేయాలని కోరుతూ పీఏపల్లి ఎంఈఓ తరిరాముకు శుక్రవారం వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల టీఎస్‌యూటీఎఫ్ జిల్లా బాధ్యులు వై శ్రీనివాస్,మండల బాధ్యులు సైదులు, వెంకన్న, వెంకటయ్య, జైపాల్, రాంబాబు పాల్గొన్నారు.

మంత్రుల పర్యటన సాగిందిలా..



సొరంగ మార్గం వద్ద జన సందోహం



సమీక్ష సమావేశానికి హాజరైన అధికారులు

- స్వాగతం పలికిన ఎమ్మెల్యేలు, స్థానిక నాయకులు

చందంపేట : మన్నెవారిపల్లి వద్ద గల ఎస్సెల్బీసీ టన్నెల్–1 నిర్మాణ పనులను శుక్రవారం తెలంగాణ రాష్ట్ర డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, శాసన మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి, భారీ నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, రోడ్లు భవనాలు శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, ఎంపీ రఘువీర్‌రెడ్డిలతో కలిసి సందర్శించారు. ఉప ముఖ్యమంత్రి, మంత్రుల బృందానికి స్థానిక ఎమ్మెల్యే నేనావత్ బాలునాయక్, అచ్చంపేట ఎమ్మెల్యే చిక్కుడు వంశీకృష్ణ, నల్లగొండ, నాగర్‌కర్నూల్ జిల్లా కలెక్టర్లు నారాయణరెడ్డి, మాదావత్ సంతోష్, జిల్లా ఎస్పీ శరత్‌చంద్రపవార్‌లు స్వాగతం పలికారు. మొదట ఉదయం 10.25గంటలకు హెలికాప్టర్ ఎస్సెల్బీసీ సమీపంలో ల్యాండ్ అయ్యింది. ఉదయం 10.35 గంటలకు సొరంగ మార్గం వద్దకు చేరుకొని ప్రత్యేక వాహనం ద్వారా సొరంగాన్ని సందర్శించి అక్కడి అధికారులను సొరంగ నిర్మాణానికి సంబంధించిన వివరాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఉదయం 11.10 గంటలకు ఎస్సెల్బీసీ పక్కనే ఉన్న సమావేశ మందిరంలో ఇరిగేషన్, విద్యుత్, ఇతర శాఖల అధికారులతో కలిసి సమీక్ష సమావేశం నిర్వహించారు. మధ్యాహ్నం ఉదయం 3.15 గంటలకు తిరిగి హెలికాప్టర్ ఎక్కి బయల్దేరి వెళ్లారు.



డిప్యూటీ సీఎంకు స్వాగతం పలుకుతున్న దేవరకొండ ఎమ్మెల్యే బాలునాయక్



సొరంగ మార్గం పరిశీలించేందుకు ప్రత్యేక వాహనం (మినీట్రెయిన్)లో వెళ్తున్న ఎమ్మెల్సీ, ఎమ్మెల్యేలు, ఎంపీ



సొరంగ మార్గంలోకి వెళ్లే ప్రత్యేక వాహనం(మినీ ట్రెయిన్) వద్ద..

క్రీడలపై ఆసక్తి పెంచేందుకు కృషి



మిర్యాలగూడ టౌన్ : క్రీడా పోటీల ముగింపులో పాల్గొన్న ఎంఈఓ బాలాజీనాయక్

మిర్యాలగూడ టౌన్ : మండల స్థాయిలోనే క్రీడలపై ఆసక్తి పెంపొందించేందుకు ప్రభుత్వం కృషి చేస్తుందని మండల విద్యాశాఖ అధికారి ఎం.బాలాజీనాయక్ అన్నారు. శుక్రవారం స్థానిక ప్రభుత్వ ఉన్నత పాశాల ఆవరణలో జరుగుతున్న మండల స్థాయి స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న క్రీడలు ముగిశాయి. అనంతరం క్రీడాకారులకు బహుమతి ప్రధానోత్సవం సందర్భంగా ఆయన పాల్గొని మాట్లాడారు. ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల నుంచి విద్యార్థులు అధికంగా పాల్గొనడం అభినందనీయమన్నారు. పాఠశాల స్థాయిలో విధిగా ప్రతి తరగతికి ఒక పిరియడ్ క్రీడలు నిర్వహించాలని వ్యాయమ ఉపాధ్యాయులకు సూచించారు. దాత గుడిపాటి నవీన్ చేతుల మీదుగా బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు ధర్మనాయక్, కౌన్సిలర్ రవినాయక్, నూకల వేణుగోపాల్‌రెడ్డి, వ్యయమ ఉపాధ్యాయులు శ్రీనివాస్‌రెడ్డి, వెంకటరత్నం, వెంకటయ్య, శోభారాణి, కృష్ణకాంత్‌నాయక్, ట్రస్మా అధ్యక్షులు శ్రీనివాసచారి, సాయి శ్రీనివాస్, శ్రీధర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

మండల స్థాయి క్రీడలు ప్రారంభం

వేములపల్లి : వేములపల్లి మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శుక్రవారం మండల స్థాయి క్రీడా పోటీలను స్థానిక ఎస్‌ఐ విజయ్‌కుమార్, ఎంఈఓ బాలాజీనాయక్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మాలి కాంతారెడ్డి, ప్రధానోపాధ్యాయులు లక్ష్మణ్‌నాయక్‌లు ప్రారంభించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ప్రభాకర్‌రెడ్డి, రమేష్, లక్ష్మణ్‌నాయక్, సత్యనారాయణ, సుజాత, ఎస్ఓ వసంత, పీడీలు దేవేందర్‌రెడ్డి, వెంకట్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

పారిశుద్ధ్య పనులు పరిశీలన

అడవిదేవులపల్లి : మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని శుక్రవారం ఎంపీడీఓ కరుణాకర్ రావు తనిఖీ చేశారు. అనంతరం రికార్డులు, చికిత్స అందిస్తున్న విధానాన్ని అడిగి తెలుసుకున్నారు. అదే విధంగా ఎంపీపీఎస్ పాఠశాలను సందర్శించి మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించడంతో పాటు అడవిదేవులపల్లి, ఉల్సాయిపాలెం గ్రామాల్లో పారిశుద్ధ్య పనులను పరిశీలించారు. డ్రైడే కార్యక్రమంలో భాగంగా ఇళ్లను సందర్శించి నీటి నిలవ్వలను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్లు సయ్యద్ హజహర్ అహ్మద్, ఆంజనేయులు, దుర్గయ్య, నర్సింహామూర్తి, పంచాయితీ కార్యదర్శి ఉమామహేశ్వర్‌ఖ, రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.

వ్యవసాయ అధికారుల సూచనలు పాటించాలి



త్రిపురారం : రైతులతో మాట్లాడుతున్న జిల్లా వ్యవసాయాధికారి శ్రవణ్ కుమార్



మిర్యాలగూడ : సమావేశంలో మాట్లాడుతున్న ఏడీఏ దేవ్‌సింగ్

త్రిపురారం : రైతులు వివిధ పంటల సాగులో ఎరువుల వినియోగంలో వ్యవసాయ అధికారుల సూచనలు పాటించాలని జిల్లా వ్యవసాయాధికారి పాల్వాయి శ్రవణ్ కుమార్ అన్నారు. శుక్రవారం నిడమనూరు మండలంలో పర్యటించి నిడమనూరు వ్యవసాయ కార్యాలయం, పీఏసీఎస్ కేంద్రాలను అకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా శాఖాపురం గ్రామంలో వరి పంటలు పరిశీలించి రైతులో మాట్లాడి సమస్యలు తెలుసుకున్నారు. రైతులు ధాన్యాన్ని అమ్ముకునే విషయం, ప్రభుత్వం అమలు చేస్తున్న మద్దతు ధర, బోనస్‌పై చర్చించారు. మండలంలో యూరియా సరఫరా, లభ్యతపై అడిగి తెలుసుకున్నారు. పంటలకు అవసరం మేరకే యూరియా ఉపయోగించాలని, యూరియా అధికంగా వాడకం వల్ల కూడా పంట చీడపీడలకు గురవుతుందన్నారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయధికారి ముని కృష్ణయ్య, ఏఈఓ విజయ్ చంద్ర, క్రాంతి కుమార్ రైతులు వెంకటయ్య, ఇస్రాయిల్, రాజేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

అధిక ధరలకు ఎరువులు అమ్మితే కఠిన చర్యలు

మిర్యాలగూడ : ప్రభుత్వ నిబంధనలకు మేరకు ఎరువులు, పురుగుల మందులను అమ్మాలని, అధిక ధరలకు అమ్మితే కఠిన చర్యలు తీసుకుంటామని వ్యవసాయ శాఖ ఏడీఏ దేవ్‌సింగ్ అన్నారు. శుక్రవారం స్థానిక మండల పరిషత్ కార్యాలయ ఆవరణలోని రైతు వేదికలో నిర్వహించిన డీలర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. డీలర్లు యూరియాను ఎమ్మార్పీ ధర కంటే ఎక్కువ అమ్మవద్దని, యూరియాను పీఓఎస్ మోషీన్ ద్వారా విక్రయించాలన్నారు. దుకాణాదారులు రికార్డులు పకడ్బందీగా ఉండాలని, అదే విధంగా రికార్డుల రిపోర్టును తప్పని సరిగా వ్యవసాయ శాఖ కార్యాలయంలో అందించాలన్నారు. యూరియా వాడకాన్ని కూడా తగ్గించాలన్నారు. ఈ సమావేశంలో పలువురు అధికారులు, డీలర్లు తదితరులున్నారు.

పౌష్టికాహారంతో సంపూర్ణ ఆరోగ్యం



తిపురారం : మాట్లాడుతున్న సీడీపీఓ చంద్రకళ



మిర్యాలగూడ టౌన్ : మాట్లాడుతున్న ఐసీడీఎస్ సూపర్ వైజర్ నజమాబేగం



కొండమల్లేపల్లి : మాట్లాడుతున్న హెచ్ఎం నాగేశ్వర్‌రావు

త్రిపురారం : ప్రతి ఒక్కరూ పోషకాహారంపై అవగాహన కలిగి ఉండాలని సీడీపీఓ చంద్రకళ అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని రైతు వేదికలో దామరచర్ల ఐసీడీఎస్ ప్రాజెక్ట్ ఆధ్వర్యంలో త్రిపురారం మండల అంగన్ వాడి సిబ్బంది నిర్వహించిన పోషణ మాసం కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. గర్భిణులు, బాలింతలు తప్పకుండా రోజువారి ఆహారంలో పోషక విలువలు ఉండే ఆహారం తీసుకోవాలి, అందుబాటులో ఉండే ఆహార పదార్థలతో పోషకాహారన్ని తయారు చేసుకునే విధానంపై మహిళలకు అవగాహన కల్పించారు. ఆహారంలో ఆకుకూరలు ఎంతో ప్రధానమని ఆకుకూరలు తీసుకోవడం ద్వారా గర్భిణులకు, బాలింతలు మేలు జరుగుతుందన్నారు. చిన్నారులు పోషకాహార లోపానికి గురికాకుండా ఉండడానికి అంగన్‌వాడీ కేంద్రాల్లో చిన్నారులకు అందించే బాలమృతం, గుడ్లు, పోషకాహారాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. అనంతరం వైద్య సిబ్బంది కిషోర బాలికలకు రక్త పరీక్షలు నిర్వహించి వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ గాజుల ప్రమీలా, మండల వైద్యాధికారి డాక్టర్ శంకర్ నాయక్, హైకోర్టు అడ్వకేట్ భవాని, పంచాయతీ కార్యదర్శి రాజేంద్ర కుమార్, ఏపీఓ శ్యామల, ఏపీఎమ్ అశోక్, ఐసీడీఎస్ సూపర్ వైజర్లు మల్లీశ్వరి, వెంకటమ్మ, విజయలక్ష్మీ, అంగన్ వాడి సిబ్బంది, వైద్యాసిబ్బంది పాల్గొన్నారు.

ఆరోగ్యంగా ఉండాలంటే పౌష్టికాహారం తప్పనిసరి

మిర్యాలగూడ టౌన్ : ఆరోగ్యంగా ఉండాలంటే పౌష్టికాహారం తప్పనిసరిగా తీసుకోవాలని ఐసీడీఎస్ సూపర్‌వైజర్ నజియాబేగం అన్నారు. శుక్రవారం పట్టణంలోని గాంధీనగర్ సెక్టార్ పరిధిలోని చైతన్య హైస్కూల్‌లో పోషణ మాసం కార్యక్రమంలో భాగంగా నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో ఆమె మాట్లాడారు. గర్భిణులు, బాలింతలు, చిన్నారులకు పోషకాహారం విలువలతో కూడిన ఎంతో అవసరమన్నారు. పోషకాహారం లోపిస్తే వివిధ రకాల ఆరోగ్య సమస్యలు అధికమవతున్నాయన్నారు. ప్రధానంగా పేదరికం, నిరక్షరాస్యత వారికి అవగాహన లేకపోవడంతో సమతుల ఆహారం తీసుకోలేకపోతున్నారన్నారు. ఈ నెల 30వ తేదీ వరకు ప్రణాళిక ప్రకారం కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. అంగన్‌వాడీ కేంద్రాల్లో అందిస్తున్న పౌష్టికాహారాన్ని తీసుకుంటే ఎంతో ఆరోగ్యంగా ఉంటారన్నారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్లు నాగమణి, టి. నిర్మల, పాఠశాల ప్రిన్సిపాల్ ఆర్ జయంతిలతో పాటు కిశోర బాలికలు పాల్గొన్నారు.

విద్యార్థినులకు రక్తపరీక్షలు

కొండమల్లేపల్లి : జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థినులకు కొండమల్లేపల్లి పీహెచ్‌సీ ఆధ్వర్యంలో రక్త పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా హెచ్ఎం రమావత్ నాగేశ్వర్‌రావు మాట్లాడుతూ విద్యార్థులు సమతుల్య ఆహారం తీసుకోవాలని సూచించారు. అనంతరం వైద్యాధికారి ఉషారాణి విద్యార్థినులకు పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో వైద్యుడు రసూల్, సీడీపీఓ ఉదయ, సూపర్ వైజర్ వరలక్ష్మీ, మంజుల, ఆశవర్కర్లు పాల్గొన్నారు.

పరిశుభ్రతతో వ్యాధులు దూరం



హాలియా : స్వచ్ఛ ప్రతిజ్ఞ చేస్తున్న అధికారులు

మిర్యాలగూడ టౌన్ : పరిసరాలు పరిశుభ్రంగా ఉంటేనే ఎలాంటి వ్యాధులు దరిచేరవని మున్సిపల్ కమిషనర్ మహ్మద్ యూసుఫ్ అన్నారు. శుక్రవారం మున్సిపల్ శాఖ ఆధ్వర్యంలో స్థానిక బకల్‌వాడీ పాఠశాలలో స్వచ్ఛతా హీ సేవా అనే కార్యక్రమంపై నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ భోజనం చేసే ముందు తప్పని సరిగా చేతులను శుభ్రం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమాన్ని అన్ని ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలో నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ డిప్యూటీ ఎగ్జిక్యూటీవ్ ఇంజనీరు వెంకన్న, మున్సిపల్ శానటరి ఇన్‌స్పెక్టర్ వెంకటరమణ, పర్యావరణ ఇంజనీర్ శ్వేతారెడ్డి, పాఠశాల హెచ్ఎం కరుణాకర్‌రెడ్డి, ఉపాధ్యాయులు ఉన్నారు.

జలవనరుల సంఘం ఆధ్వర్యంలో..

మిర్యాలగూడ పట్టణంలో కేంద్ర జలవనరుల సంఘం సబ్ డివిజనల్, మిర్యాలగూడ ఉన్నత పాఠశాల ఆధ్వర్యంలో ప్లాస్టిక్ వ్యర్థాల సేకరణ–స్వచ్ఛతా హీ సేవాపై అవగాహన ర్యాలీని శుక్రవారం నిర్వహించారు. పట్టణంలోని ఎన్నెస్పీ క్యాంపు, సాగర్‌రోడ్డు, ఆర్టీసీ బస్టాండ్, రాజీవ్ చౌకల్ వరకు నిర్వహించారు. ఈ సందర్భంగా జలవనరుల సంఘం డివిజన్ సబ్ డివిజనల్ అసిస్టెంట్ ఇంజనీర్ సంతోష్, అసిస్టెంట్ ఇంజనీర్ నరేందర్‌లు మాట్లాడారు. ప్లాస్టిక్‌ను నియంత్రణకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ సోమేశ్, వెంకన్న, పవన్‌లతో పాటు సబ్ డివిజనల్ సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

స్వచ్ఛత భారత్‌కు సహకరించాలి

హాలియా : స్వచ్ఛ భారత్‌కు ప్రతి ఒక్కరూ సహకరించాలని హాలియా మున్సిపల్ కమిషనర్ రామ దుర్గారెడ్డి అన్నారు. కేంద్ర ప్రభుత్వ ఆదేశానుసారం సెప్టెంబర్ 17నుంచి అక్టోబర్ 1వ తేదీ వరకు స్వచ్ఛతా హీ సేవా అనే కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు. స్వచ్ఛ తా హీ సేవా 2024 కార్యక్రమంలో భాగంగా శుక్రవారం మున్సిపాలిటీలోని హాలియా జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, ప్రభుత్వ కార్యాలయ ఆవరణలో పరిసరాలను పరిశుభ్రంగా మార్చారు. అనంతరం ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు, ఉపాధ్యాయులతో స్వచ్ఛ ప్రతిజ్ఞ చేయించారు. పరిసరాల పరిశుభ్రత, తడిచెత్త, పొడి చెత్తను వేరు చేసే విధానంపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఎన్విరాన్మెంట్ ఇంజనీర్ రవికుమార్, హైస్కూల్ హెచ్ఎం గుండా కృష్ణమూర్తి, ఉపాధ్యాయులు, మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ఏబీవీపీ నూతన కమిటీ ఎన్నిక



ఎన్నికైన నూతన కమిటీ సభ్యులు

చింతపల్లి : అఖిల భారత విద్యార్థి పరిషత్ (ఏబీవీపీ) చింతపల్లి నూతన శాఖను జిల్లా నాయకులు యలమల గోపీచంద్ ఆధ్వర్యంలో శుక్రవారం ఎన్నుకున్నారు. కార్యదర్శిగా సన్నాయిలా మహేష్, జాయింట్ సెక్రటరీగా కొత్తకొండ ఆశ్రేష, చింతకుంట్ల శిరీష, అంకురి అఖిల, జరుపుల విజయ్, గణదేకోట శివ, వైస్ ప్రెసిడెంట్‌గా పి.మాధవి, ఎన్. రమాదేవి, టీ.ఉమామహేష్, ఎస్. మహేశ్, నగర గర్ల్స్ ఇన్‌చార్జ్ జి. నందిని, సోషల్ మీడియా ఇన్‌చార్జ్ ఎస్‌కె. నజీర్, చింతపల్లి ప్రభుత్వం జూనియర్ కళాశాల నూతన కమిటీ అధ్యక్షుడిగా ఎస్.కె. ఇజాస్, కార్యదర్శిగా వి.అనుష, జాయింట్ సెక్రటరీగా జి పూజిత, ఎం అక్షయ వైస్ ప్రెసిడెంట్ గా ఎస్.కళ్యాణి, కె స్వాతిలను ఎన్నుకున్నారు.

ఉపాధ్యాయుల వర్గపోరుతోనే గందరగోళం

పెద్దవూర : మండలంలోని గర్నెకుంట సెయింట్ థామస్ ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో ఉపాధ్యాయుల మధ్య ఆధిపత్య, వర్గపోరుతోనే గందరగోళం సృష్టించారని ప్రాథమిక విచారణలో తేలినట్లు మండల విద్యాధికారి తరి రాములు పేర్కొన్నారు. శుక్రవారం పాఠశాలలో ఓ ఉపాధ్యాయుడు విద్యార్థులను వేధింపులకు గురి చేస్తున్నట్లు ఒక పత్రికలో వచ్చిన కథనంపై ఆయన పాఠశాలలో విచారణ చేపట్టి మాట్లాడారు. పాఠశాల యాజమాన్యం స్థానికంగా ఉండకుండా అమెరికాలో ఉంటూ బాధ్యతను ప్రిన్సిపాల్‌లపై ఉంచి పాఠశాలను నిర్వహించటంతోనే ఆర్థిక లావాదేవీల విషయంలో ఉపాధ్యాయులు వర్గాలుగా ఏర్పడి ఇదంతా సృష్టించినట్లు ప్రాథమిక విచారణలో తేలిందని పేర్కొన్నారు. విద్యార్థులు, తల్లిదండ్రులు, ఉపాధ్యాయులతో విడివిడిగా మాట్లాడినట్లు పూర్తి నివేదికను తయారు చేసి ఉన్నతాధికారులకు విన్నవించనున్నట్లు తెలిపారు. విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూస్తామని, విచారణలో వేధింపులకు గురిచేసినట్లు తేలితే క్రిమినల్ కేసులు నమోదు చేస్తామని తెలిపారు. త్వరలో విద్యార్థుల తల్లిదండ్రులు, పాఠశాల యాజమాన్యం, ఉపాధ్యాయులతో సమావేశం నిర్వహించి భవిష్యత్ కార్యచరణను రూపొందిస్తామని పేర్కొన్నారు. విద్యార్థులను వేధింపులు గురుచేస్తున్నారన్న విషయంలో సమగ్ర విచారణ జరిపించాలని ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ఖమ్మంపాటి శంకర్ ఎంఈఓకు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ డివిజన్ కార్యదర్శి కోరె రమేష్, విద్యార్థుల తల్లిదండ్రులు గోపాల్, నాగరాజు, రామస్వామి, కోటేష్‌నాయక్ తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థుల సమస్యలు పరిష్కరించాలని ధర్నా



తహసీల్దార్‌కు వినతిపత్రం అందజేస్తున్న ఎస్ఎఫ్ఐ నేతలు

మిర్యాలగూడ : విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలను తక్షణమే పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ ఎస్ఎఫ్ఐ దామరచర్ల మండల కమిటీ ఆధ్వర్యంలో శుక్రవారం స్థానిక తహసీల్దార్ కార్యాయం ఎదుట ధర్నా చేపట్టారు. అనంతరం తహసీల్దార్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు క్షుద్రా సైదానాయక్, దామరచర్ల మండల కార్యదర్శి వీరన్న మాట్లాడుతూ ప్రభుత్వ గిరిజన పాఠశాలలకు సొంత భవనాలు లేకపోవడంతో పాటు అరకొర వసతులతో విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. మండల కేంద్రంలోని గిరిజన బాలికల పాఠశాల, కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయంలో మంచినీటి వసతి కూడా సరిగా లేదన్నారు. ఈ కార్యక్రమంలో ఆ సంఘం నాయకులు దత్తు, అజయ్, సాగర్, రాహుల్, విష్ణు, వినోద్, విజయ్‌కుమార్, గిరిధర్ తదితరులున్నారు.

ప్రతి ఒక్కరూ ఒక మొక్క నాటండి

మిర్యాలగూడ టౌన్ : పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ ఒక మొక్క నాటాలని మున్సిపల్ కమిషనర్ మహ్మద్ యూసుఫ్ అన్నారు. శుక్రవారం వన మహోత్సవ కార్యక్రమంలో భాగంగా మున్సిపాలిటీలోని పలు ప్రాంతాల్లో మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పర్యవరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ కృషిచేయాలన్నారు. పెరుగుతున్న కాలుష్యాన్ని నియంత్రించాలంటే ప్రతి ఒక్క వ్యక్తి ఒక మొక్కను నాటి దానిని పరిరక్షించుకునే బాధ్యతను కూడా తీసుకోవాలన్నారు. ఈ కార్యకమంలో మున్సిపల్ డీఈ వెంకన్న, శానిటరీ ఇన్‌స్పెక్టర్ వెంకటరమణ, పర్యావరణ ఇంజనీరు శ్వేతారెడ్డి తదితరులున్నారు.



మొక్క నాటుతున్న మున్సిపల్ కమిషనర్ మహ్మద్ యూసుఫ్

ఉపాధ్యాయ వృత్తి పవిత్రమైంది



ఉత్తమ ఉపాధ్యాయులను సన్మానిస్తున్న అధికారులు, తదితరులు

పెద్దఅడిశర్లపల్లి : సమాజంలో ఉపాధ్యాయ వృత్తి పవిత్రమైందని ఎంఈఓ తరి రాము అన్నారు. శుక్రవారం మండలంలోని మండల కేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయంలో ఉత్తమ ఉపాధ్యాయుల సన్మాన కార్యక్రమంలో వారు పాల్గొని మాట్లాడారు. తరగతి గదిలోనే సమాజం రూపుదిద్దుకుంటుందన్నారు. పాఠశాల అభివృద్ధిలో ఉపాధ్యాయుల పాత్ర క్రియాశీలకమైందన్నారు. అనంతరం జిల్లా ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎంపికైన ఎల్ పద్మ, విజయలక్ష్మిలతో పాటు మండలంలో ఎంపికైన 12మంది ఉత్తమ ఉపాధ్యాయులను పూలమాలలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో దాత పాల్వాయి వెంకట్‌రెడ్డి, తహసీల్దార్ శ్రీనివాస్‌రావు, కాంప్లెక్స్ హెడ్‌మాస్టర్‌లు జగదీశ్వర్‌రెడ్డి, శ్రీనివాస్, పీఆర్టీయూ మండల అధ్యక్ష, కార్యదర్శులు మూనా, అనీల్‌కుమార్, యూటీఎఫ్ అధ్యక్ష, కార్యదర్శులు జీవన్‌కుమార్, వెంకటేశ్వర్లు, ఆయా పాఠశాలల హెచ్ఎంలు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

మున్సిపల్ కమిషనర్‌కు వినతి

హాలియా : కౌన్సిల్ సభ్యులు కానివారు హాలియా మున్సిపాలిటీలో పెత్తనం చెలాయిస్తున్నారని వారిపై చర్యలు తీసుకోవాలని మూడో వార్డు కౌన్సిలర్ అన్నెపాక శ్రీనివాస్ కోరారు. మున్సిపాలిటీలో అజమాయిషీ చెలాయిస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలని కోరుతూ కౌన్సిలర్ శుక్రవారం కమిషనర్ రామ దుర్గారెడ్డికి వినతిపత్రం అందజేశారు. 2019 మున్సిపాలిటీ చట్టం 59 ప్రకారం మున్సిపల్ చైర్‌పర్సన్, వైస్ చైర్‌పర్సన్‌తో పాటు కౌన్సిల్ సభ్యులు హాలియా మున్సిపాలిటీలో పాలన చేయాల్సి ఉండగా, ఇక్కడ కౌన్సిల్ సభ్యులు కానీ వారు పెత్తనం చెలాయిస్తూ గౌరవ కౌన్సిల్ సభ్యులకు ఎలాంటి ప్రాధాన్యం ఇవ్వడం లేదని, మున్సిపాలిటీలో జరిగే అధికార కార్యక్రమాలకు కౌన్సిల్ సభ్యులకు ఎలాంటి సమాచారం ఇవ్వడం లేదని పేర్కొన్నారు. ఇలాంటి చర్యలు మళ్లీ పునరావృతం కాకుండా అధికారులు తక్షణమే స్పందించి చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు.

మృతుడి కుటుంబానికి రూ.2లక్షలు ఆర్థిక సాయం



బాధిత కుటుంబ సభ్యులకు ఆర్థిక సాయం అందజేస్తున్న ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి

మిర్యాలగూడ టౌన్ : పట్టణంలోని ఇందిరమ్మ కాలనీకి చెందిన తేజావత్ భగావన్‌నాయక్ గత నెలలో ఆత్మహత్య చేసుకున్నాడు. దీంతో ఆ కుటుంబానికి చేయూతగా కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు నూకల వేణుగోపాల్‌రెడ్డి తన సొంత డబ్బులు రూ.2లక్షలను అందజేశారు. శుక్రవారం ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి ఆ బాధిత కుటుంబానికి అందజేశారు. ఎవరూ కూడా తొందరపడి ఇలాంటి నిర్ణయాలు తీసుకోవద్దని, కుటుంబ పెద్ద లేకపోతే ఆ కుటుంబానికి తీరని లోటన్నారు. ఈ కార్యక్రమంలో డీసీసీ అధ్యక్షులు కేతావత్ శంకర్‌నాయక్, రాష్ట్ర నాయకులు ధీరావత్ సైకిలాబ్‌నాయక్, పట్టణ అధ్యక్షులు నూకల వేణుగోపాల్‌రెడ్డి, కౌన్సిలర్ కొమ్ము శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.